ChimataMusic.com
Patha Patala Parnasala

# పాడనా తెనుగు పాట

చిత్రం: అమెరికా అమ్మాయి (1976)

పాడినవారు: సుశీల

సంగీతం: జి.కె. వెంకటేష్

గీత రచయిత: దేవులపల్లి కృష్ణశాస్త్రి

---

పల్లవి:

పాడనా తెనుగు పాట

పరవశనై మీ ఎదుట.. మీ పాట

పాడనా తెనుగు పాట

ChimataMusic.com

చరణం 1:

కోవెల గంటల గణగణలో

Patha Patala Parnasala

గోదావరి తరగల గలగలలో

కోవెల గంటల గణగణలో

గోదావరి తరగల గలగలలో

మావులు.. పూవులు.. మోపులపైన

మసలే గాలుల గుసగుసలో

మంచు ముత్యాలపేట.. మధురామృతాల తేట

ఒక పాట.. పాడనా తెనుగు పాట

పరవశనై.. నే పరవశనై.. మీ ఎదుట మీ పాట

చరణం 2:

త్యాగయ.. క్షేత్రయ.. రామదాసులు

త్యాగయ.. క్షేత్రయ.. రామదాసులు

తనివితీర వినిపించినది

నాడునాడులా కదిలించేది

వాడవాడలా కరిగించేది

చక్కెర మాటల మూట

చిక్కని తేనెల ఊట

ఒక పాట.. పాడనా తెనుగు పాట

చరణం 3:

ఒళ్ళంత ఒయ్యారి కోక.. కళ్ళకు కాటుకరేఖ

ఒళ్ళంత ఒయ్యారి కోక.. కళ్ళకు కాటుకరేఖ

ChimataMusic.com
Patha Patala Parnasala

మెళ్ళో తాళి.. కాళ్ళకు పారాణి..

మెరిసే కుంకుమ బొట్టు

ఘల్లు ఘల్లున కడియాలందెలు

అల్ల నల్లన నడయాడే

తెలుగుతల్లి పెట్టని కోట..

తెలుగునాట ప్రతిచోట

ఒక పాట.. పాడనా తెనుగు పాట